# తొలిముద్దు

**ఎం.డి. యస్దాన్**

A

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఈ రాత్రి చాలా ప్రత్యేకమైన రాత్రి. ప్రతి వ్యక్తి జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అపురూపమైన, అతి మధురమైన రాత్రి. ఔను! మీరు సరిగ్గానే గెస్ చేశారు. ఇవాళ మా శోభనం రాత్రి.

ఓహ్...గాడ్! పెళ్లిచూపుల్లోనే చందన నాకు తెగ నచ్చేసింది.

అదిగో... చందన వచ్చేసింది. తెల్లని పట్టుచీరలో చుట్టిన పాలరాతి బొమ్మ అడుగులో అడుగులేసుకుంటూ పాల గ్లాసుతో వచ్చింది. తలొంచుకుని వొద్దికగా కూర్చుంది.

ఆమెను నఖశిఖ పర్యంతం చూశాను.

ప్చ్! భార్యను తొలిముద్దు ఎక్కడ పెట్టాలో వాత్సాయనుడు చెప్పలేదే?

ముత్యమంత ముద్దు. మురిపెం కలిసిన ముద్దు. జీవితాంతం గుర్తుండిపోయే ఆ తొలిముద్దు ఎక్కడ పెట్టాలి?

మీనాల్లాంటి నయనాల మీదా? గులాబి మొగ్గల్లాంటి అధరాల మీదా? పాలశంఖం లాంటి మెడవంపులోనా? సన్నటి నడుం మీదా? ప్చ్! ఐడియా రావడం లేదే!

అసలే టెన్షన్‌గా వుంటే ఇదో టెన్షను. పోని చందననే అడిగితేనో?

''పాలు తాగండి!'' పాల గ్లాస్ అందించింది. గ్లాస్ అందుకుంటూ ఆమె వేలిని తాకాను. ఆ స్పర్శ! గమ్మత్తయిన ఫీలింగ్.

గ్లాసును పక్కనపెట్టి ఆమెకు దగ్గరగా జరిగి ఆమె చెవివద్ద గుసగుసగా అడిగాను-

''నేను నిన్ను తొలిముద్దు ఎక్కడ పెట్టాలో చెప్పవా?''

ఆమె ఫక్కున నవ్వింది.

ఆమె చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను. తాకితే కందిపోతుందేమో అన్నంత మృదువుగా వుందామె చేయి.

ఆమె కళ్ళలోకి చూశాను. ఆమె శూన్యంలోకి చూస్తోంది. ''ఏమిటాలోచిస్తున్నావు? ఏదైనా మాట్లాడవచ్చు కదా?''

ఆమె తన మరో చేతిని గడ్డం కింద ఆన్చి నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ ''మీరు చాలా మంచివారట కదా! అవునా?'' అడిగింది.

''ఎందుకలా అడుగుతున్నావు? నేను మంచివాడినని నీకెవరు చెప్పారు?'' అడిగాను.

''మా అమ్మ నాన్న చెప్పారు''

''పోనీలే! మంచిదే కదా. మంచి వ్యక్తి భర్తగా రావాలనే కదా ఏ ఆడపిల్లైనా కోరుకునేది''

''నిజమే కాని మీరు మంచివారైనందుకే నా చదువు మధ్యలోనే ఆపేయాల్సొచ్చింది''

నేను చిన్నగా నవ్వి ''నీ చదువుకు, నా మంచితనానికీ లింకేమిటో నాకు అర్థం కావడం లేదు'' అన్నాను.

''నాకు చదువంటే చాలా ఇష్టం. నా చదువు పూర్తయ్యే వరకూ పెళ్లి చేసుకోకూడదని అనుకున్నాను. కానీ ఇంతలో ఆ పేరయ్య తొందర వల్ల మీ సంబంధం వచ్చింది. మీ గురించి విచారించిన మావాళ్ళకు మీరు చాలా మంచివారని తెలిసింది. పైగా మీరు అందరికీ నచ్చారు కాబట్టి మీ సంబంధాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని నాన్నగారు చెప్పారు. మరి నా చదువు? అంటే పెళ్లైనాకగానీ భర్త ఇష్టం అది అన్నారు. ఇప్పుడు మీరు చదువుకోనిస్తారా?'' ఆశగా అడిగింది.

అమాయకంగా అడుగుతున్న ఆమెను చూస్తుంటే ముచ్చటేస్తుంది.



ఆమెవైపు ప్రేమగా చూస్తూ ''నిరభ్యంతరంగా నువ్వు నీ చదువును కొనసాగించవచ్చు. అందుకు నన్ను హెల్ప్ చేయమన్నా చేస్తాను'' అభయమిచ్చాను.

''నిజంగా?'' నమ్మశక్యం కానట్టు అడిగింది.

''ప్రామిస్!'' అంటూ ఆమె చేతిలో చేయి వేశాను.

''నిజంగా మీరు చాలా మంచివారండి'' మెరుస్తున్న కళ్ళతో నావైపు చూస్తూ చెప్పింది.

మాటలు అయ్యాయి ఇక టైమ్ వేస్ట్ చేయడం అనవసరమనిపించింది. నేనామెకు ఇంకా దగ్గరై ''సరే! ఇప్పుడు చెప్పు నీకు నేను తొలిముద్దు ఎక్కడ పెట్టాలో?'' అడిగాను.

''మీరు తీరిగ్గా కూర్చుని ఆలోచించుకోండి నాకు నిద్రొస్తోంది. గుడ్‌నైట్'' అంటూ పడుకుంది.

నేను కంగారుగా ఆమెను తట్టిలేపి ''ఇది అన్యాయం. నువ్వు నిద్రపోతే నేను ముద్దెవరికి పెట్టేదీ?'' అడిగాను.

''ఇప్పుడు ముద్దులు అవసరమంటారా?'' కళ్ళు తెరవకుండానే అడిగింది.

''మరీ! ముద్దుల్లేకుండా శోభనం ఏం బావుంటుంది? ఉప్పులేని పప్పుచారులా చప్పగా వుంటుంది''

ఆ మాటతో ఆమె తక్కున లేచి కూర్చుంది. ''శోభనమా? శోభనం ఏమిటి? ఇప్పుడే కదా నన్ను చదువుకోనిస్తానని చెప్పారు. మళ్లీ శోభనం అంటారేమిటి?'' కోపంగా అడిగింది.

''నిన్ను చదువుకోనిస్తానని చెప్పాను కాని శోభనం వద్దని నేను చెప్పలేదు కదా?''.

''లాజిక్కులొద్దు. రీజనబుల్‌గా ఆలోచించండి. దీనివల్ల నాకు ఏదన్నా జరిగితే?''

''పిచ్చి! శోభనమంటే చాలా సింపుల్. నువ్వు లిప్‌స్టిక్ పెట్టుకున్నంత ఈజీ. ఏమీ కాదు నా మాట నమ్ము''

''అది నాకూ తెలుసు! నేను చెప్పేది నెల తప్పడం గురించి. ముందు నెల తప్పుతాను తరువాత పరీక్ష తప్పుతాను''

నేను చిన్నగా నవ్వి ''అదా నీ భయం. నువ్వు నెల తప్పకుండా ముందు జాగర్త పడదాం సరేనా?'' అన్నాను.

''ఎంత జాగ్రత్త పడినా సెంట్ పర్సెంట్ గ్యారంటీ ఇవ్వలేరు కదా? అందుకే నా మాట వినండి. నా చదువయ్యేదాకా శోభనం వద్దు''

''అదికాదు నేను చెప్పేదేమిటంటే'' అంటూ ఆమె భుజంమీద చేయివేశాను.

నా చేతిని విసిరికొట్టి- ''అందుకే నేను చదువు అయ్యేవరకు పెళ్లే వద్దన్నాను. మా అమ్మానాన్న నా మాట విన్నారా?'' అంటూ సన్నగా ఏడుపు మొదలెట్టింది.

నాకేం చేయాలో పాలుపోలేదు. ''ఇదిగో.. నిన్నే ప్లీజ్! ఆ ఏడుపు ఆపేయి. నా బుజ్జివి కదూ. శోభనం వద్దులే తల్లీ'' చేతులు జోడించాను.

★ ★ ★

ఆఫీసునుంచి వచ్చి ఇంట్లో చూశాను. చందన కనిపించకపోవడంతో సరాసరి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాను. ఆమె అటు తిరిగి జాకెట్టు హుక్స్ పెట్టుకుంటోంది ఏకాగ్రతగా. అప్పుడే స్నానం చేసి వచ్చిందేమో ఆమె కురులు మంచులో తడిసిన వరిచేనులా వున్నాయి. పింక్ కలర్ పైట నేలమీద నిర్లిప్తంగా పడివుంది. అద్దంలో నుంచి ఆమె పూర్ణకుంభాలు అందంగా దర్శనమిస్తుంటే ఇక ఆగడం నా తరం కాలేదు.

వెళ్ళి తక్కున ఆమెను వెనుక నుంచి కౌగిలించుకున్నాను. ఆమె అద్దంలో నన్ను చూసి ''ఛీ! అమ్మాయి బట్టలేసుకుంటూంటే లోనికొచ్చేశారు సిగ్గులేదు?'' తీయగా కసిరింది.

నేను ఆమె ముఖాన్ని నా వైపునకు తిప్పుకుని ఆమె కళ్ళల్లోకి మత్తుగా చూశాను. ఆమె కూడా కొన్ని క్షణాలు నావైపు చూసి ''ఏమిటి? అలా తినేసేలా చూస్తున్నారు?'' మెల్లగా అడిగింది.

''ఔను! చూపులతోనే నిన్ను తినేయాలనిపిస్తోంది''

ఆమె కిలకిలా నవ్వింది. అప్పుడు ఆమె బుగ్గల్లో పడ్డ సొట్టలను చూసి నాకు తొలిముద్దు గుర్తొచ్చింది.

''తొలిముద్దును నీ బుగ్గమీద పెడితే ఎలా వుంటుంది?'' అడిగాను.

''ఇదిగో! ముద్దులడిగారంటే గుద్దులిస్తాను'' పిడికిలి చూపిస్తూ సీరియస్‌గా చెప్పింది.

## దియా గ్లామర్ సీక్రెట్!

**మీ ఫిజిక్ ఇంత ఎట్రాక్టివ్‌గా వుండడానికి ఆ గ్లామర్ సీక్రెట్టేంటో కాస్త చెబుతారా?- అని ఓ ఆసామీ ఈమధ్య దియామీర్జాని అడిగాడు. దానికి దియా ముసిముసిగా నవ్వుతూ- 'నేను ఫ్రైడ్ ఫుడ్డుకి వీలైనంత దూరంగా వుంటాను. అలాగే నా మీల్స్‌ని ఆరు సార్లు చిన్న చిన్న క్వాంటిటీల్లో తింటాను. ఇంకా ఎక్సర్‌సైజులు- ఇంతే' అంటూ చెప్పింది.**



ఆమె చేతినందుకుని నా చెంపకు అద్దుకున్నాను.

''చూడు! ఈ నులివెచ్చని స్పర్శ నీకేమీ అనిపించడంలేదా? మన్మథుడికి ప్రతిరూపంలా నీ ఎదురుగా నేనున్నా నీలో ఎలాంటి రొమాంటిక్ భావం కలగడం లేదా? నీలోని ఆడతనం కరగడం లేదా?''

''ఏవండోయ్ శ్రీవారు! మీ ట్రిక్కులు నా దగ్గర పనిచేయవు'' అంటూ కిసుక్కున నవ్వింది.

నేను విరక్తిగా నవ్వి ''నువ్వింత కఠినాత్మురాలివి అనుకోలేదు. నా పరిస్థితిపై నీకు జాలి కలగడం లేదా? ఈ దీనుడిపై ఈ దేవతకు దయ రావడం లేదా?'' కాస్త ఎమోషనల్‌గా అడిగాను.

''నాకు మాత్రం కోరికలూ, సరదాలు లేవనుకుంటున్నారా? నేను మీలాంటి మనిషినేగా. ఆడవాళ్లు ఓపికగా వుంటున్నప్పుడు మగవాళ్ళు ఎందుకుండలేరు?''

''ఆ తప్పు మగవాళ్ళది కాదు. ఆడవారిని ఇంత అందంగా చేసిన ఆ బ్రహ్మది''

నేను చొరవగా ఆమె కుచ్చిళ్ళను కాస్త క్రిందకు జరిపాను. ముత్యపుచిప్పలాంటి నాభి కనిపించి నా పెదాలు సన్నగా వణుకుతుంటే ఆశగా తల పైకెత్తి ఆమె ముఖంలోకి చూసి-

''నువ్వు అనుమతిస్తే నేను తొలిముద్దును ఇక్కడ పెడతాను'' అన్నాను.

ఆమె నన్ను సున్నితంగా వెనక్కునెట్టి చీర సరిచేసుకుని పైట కప్పుకుంటూ- ''ముద్దుకు ఛాన్స్ ఇవ్వడమంటే బ్రేకుల్లేని కారు యాక్సిలేటర్ మీద

బలంగా కాలువేయడం లాంటిదే. తెలిసి మరీ నేను ప్రమాదంలో పడలేను. మీరు దయచేస్తే నేను చదువుకుంటాను'' అంటూ గైడ్ అందుకుంది.

చందనకు ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గర పడటంతో రాత్రి పదకొండైనా టేబుల్ ల్యాంప్ వద్ద కూర్చొని ఆమె శ్రద్ధగా చదువుకుంటోంది. నేను లేచి కిచెన్లోకి వెళ్ళి కాఫీ చేసుకొచ్చి శ్రీమతికి అందించాను.

కాఫీ తాగి ''థాంక్స్'' నావైపు ప్రేమగా చూస్తూ చెప్పింది. నేను వెనుదిరిగి రాబోతూంటే నా చేయి పట్టుకుంది. ఏమిటన్నట్టు ఆమెవైపు చూశాను.

''మీకు నామీద కోపంగా లేదూ?''.

''నీ మీద నాకెందుకు కోపం?'' అన్నాను.

''మరీ! మన పెళ్ళై ఇన్ని రోజులైనా కనీసం మీకు నేను తొలిముద్దైనా ఇవ్వలేదు కదా! అయినా నా మీద కొంచెం కూడా కోపం రావడంలేదా?'' అమాయకంగా అడిగింది.

నేను మరో ఛైర్‌లాగి ఆమె పక్కన కూర్చుని ''ప్రతి మనిషికీ జీవితంలో ఏదో ఒక లక్ష్యం తప్పకుండా ఉండాలి. దాని కోసం ఆ వ్యక్తి నిరంతరం శ్రమించాలి. పెళ్ళనేది జీవితంలో ఒక భాగం. సెక్స్ ఒక శారీరక అవసరం. నీ లక్ష్యాన్ని సాధించడం కోసం ఈ శారీరక అవసరాన్ని కొద్దిరోజులు పక్కనపెడితే మునిగిపోయేదేంలేదు. మన పెళ్ళైన కొత్తలో నేను ఆరాటపడింది నిజమే కానీ నీ పట్టుదల చూసి నాకు ముచ్చటేసింది. మనదేశంలో ఎక్కువ భాగం స్త్రీలు చదువనేది పెళ్ళికి ఒక క్వాలిఫికేషన్‌గా భావిస్తారు. పెళ్ళైపోతే ఇక భర్తా, పిల్లలూ, సంసారం అంటూ చదువు సంగతి మరచిపోతారు. పెళ్లవగానే ఇక భర్తే సర్వస్వం కాదు. తనకు ఎప్పుడూ సొంత వ్యక్తిత్వం ఉండాలి. ఇదంతా ఆలోచించాకా నువ్వు చేస్తున్నది తప్పని నాకు అనిపించడం లేదు.

ఇప్పటివరకూ మనం శారీరకంగా దగ్గర కాకపోయినా మానసికంగా ఎంతో చేరువైనాం'' మనస్ఫూర్తిగా చెప్పాను.

చందన ఎగ్జామ్స్ అయిపోయాయి. ఇంకా ఏదో కాంపిటీటివ్ ఎగ్జామ్ ఉందని బెంగుళూరుకి వెళ్లాలంటే తోడుగా నేను కూడా ప్రయాణమయ్యాను. 'అది కూడా రాసేశాకా మీ సంగతి చూస్తాను' అని అల్లరిగా చెప్పింది.

మేము ప్రయాణిస్తున్న హైటెక్ బస్సులో మా పక్కసీట్లోనే మరో యువ జంట కూర్చుని ఉన్నారు. గూడూరు దాటాకా బస్సులోని లైట్స్ ఆఫ్ చేసేశారు. బస్సులో చీకటి రాజ్యమేలుతోంది.

నాకు నిద్రపట్టలేదు. ఇంతలో మా పక్క వరుససీట్లలో వున్న యువజంట దగ్గరనుంచి ఏదో చిన్న అలికిడీ, మెల్లగా శబ్దం వస్తుంటే అటు చూశాను. అప్పటికే నా కళ్ళు చీకటికి అలవాటు పడి ఉండడం వల్లా వాళ్ళు లీలగా కనిపిస్తున్నారు.

ఆమె ముఖాన్ని అతను చేతుల్లో తీసుకుని ముద్దులముద్రలు వేస్తున్నాడు. ఆమె పరవశంగా అతన్ని హత్తుకుపోతోంది. సభ్యత కాదని తెలిసినా వాళ్ళ మీద నుంచి చూపును మరల్చుకోలేకపోతున్నాను. ఆమె నడుంచుట్టూ చేతులు వేసి దగ్గరగా లాక్కుంటున్నాడతను. నేను చూస్తున్నదే చందన కూడా చూస్తోందని ఆమె నా చేతిమీద తన చేయి వేసి నొక్కేవరకూ నాకు తెలీదు.

ఆమె స్పర్శలో తొలిసారి ఏదో తేడా కన్పిస్తోంది. తన కాలును నా కాలికాన్చి మెల్లగా రుద్దుతోంది. తన తలను నా భుజం మీద పెట్టింది. వెచ్చని ఆమె శ్వాస నన్ను రెచ్చగొడుతుంటే ఇక ఆగడం నా తరం కాలేదు. ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరికి లాక్కున్నాను.

నా చూపుడువ్రేలు ఆమె నుదుటి నుండి నాసిక పైగా జారి లేత అధరాల మీద ఆగింది. తమకంగా నా వ్రేలును చిన్నగా కొరికింది.

ఆమె ఎడమ వక్షం మల్లెచెండులా నా ఛాతికి మృదువుగా గుచ్చుకుంటోంది. విరహపు మొగ్గ విరిసి పువ్వయింది. ఆమె పెదాలు సన్నగా వణుకుతుంటే నా పెదాలకు దగ్గరగా వచ్చి ఇక నీదే ఆలస్యం అన్నట్టు ఆగింది.

నేను వాటిని అందుకోబోతూ ఒక్క క్షణం ఏదో గుర్తొచ్చి ఆమె చెవిలో గుసగుసగా అడిగాను. ''తొలి ముద్దును ఇక్కడ పెట్టొచ్చా?'' అని.

నా మీద తనకు ఎంత కోపం వచ్చిందో కానీ నా భుజాన్ని కొరికేసింది. నేను ఆ బాధను అతి కష్టం మీద గొంతులోనే దాచేశాను. లేదంటే నా కేకకు బస్సులో జనాలు ఉలిక్కిపడి లేచేవారు, డ్రైవర్ సడెన్ బ్రేక్‌తో బస్సు ఆపేసేవాడు.

★ ★ ★

లాడ్జ్‌లో దిగాకా ముందు నేను స్నానం చేసి వచ్చాను. తరువాత చందన స్నానానికి వెళ్ళింది. రాత్రి బస్సులో జరిగింది తల్చుకుంటుంటే నవ్వొస్తోంది నాకు.

కొద్దిసేపటి తరువాత చందన బాత్‌రూంలోంచి ''శ్రీకర్! కొద్దిగా ఇటురావా?'' పిలిచింది. టవల్ మరిచిపోయిందేమోనని నేను వెళ్ళాను.

తను అటు తిరిగింది. ఆమె వంటి మీద పెట్టీకోట్, బ్రా మాత్రమే ఉన్నాయి. బ్రాకు హుక్కులు పెట్టుకోలేదు. పారిజాతానికి చందనం అద్దినట్టు ఉంది ఆమె నున్నటివీపు.

నేనొచ్చిన అలికిడి వినీ-

''మన పెళ్ళయ్యాకా నేను కొద్దిగా లావయ్యానని అందరూ అంటుంటే ఏమో అనుకున్నానండోయ్, ఈ బ్రా హుక్స్ చూడండి పెట్టుకోలేక పోతున్నాను. కాస్త హెల్ప్ చేయరూ ప్లీజ్!'' తీయగా అడిగింది.

నేను ట్రాన్స్‌లో ఉన్నవాడిలా ఆమెను సమీపించి వణుకుతున్న చేతులతో బ్రా రెండు అంచులు అందుకుని హుక్స్ పెట్టేందుకు విశ్వప్రయత్నం చేశాను కానీ లాభం లేదు.

''అబ్బా! నొప్పి, పోనీలెండి. ఇది లేకుంటే మునిగిపోయిందేముంది'' అంటూ బ్రాను తీసేసి హేంగర్‌కు తగిలించింది. అంత చేరువగా ఆమెను ఆ స్థితిలో చూసి ఆగడమనేది మగాడన్న వాడికెవ్వరికీ సాధ్యంకాదు. బిగి కౌగిలిలో బంధించాను. ఆమె అభ్యంతరం చెప్పలేదు. సన్న తుంపర్లుగా మొదలైన వలపువాన తుఫానై చెలరేగి చాలాసేపటి తరువాత ప్రశాంతమైంది.

ఆమె కళ్లల్లోకి తృప్తిగా చూస్తూ ''ఎగ్జామ్స్ కాక ముందే నన్ను రెచ్చగొట్టి నువ్వెందుకు లొంగిపోయావు?'' అడిగాను.

ఆమె అలసటగా నవ్వి నా నుదుటిమీద చుంబించి ''కామిగాని వాడు మోక్షగామి కాలేడు సార్, తెలీదా?'' అడిగింది.

''ఈ విషయం ఇన్నిరోజులుగా నన్ను ఇబ్బంది పెట్టావే అప్పుడు గుర్తుకురాలేదా?''

''రాత్రి బస్సులో ఆ జంటని చూశాకగానీ మనం ఇంతకాలం ఎంత మిస్ అవుతున్నామో నాకర్థం కాలేదు. ఇలా ఆలోచిస్తూ వెళ్ళి నేను చక్కగా ఎగ్జామ్ రాయగలనా? అందుకే మిమ్మల్ని పిలిచి నన్ను నేనుగా సమర్పించుకున్నాను. ఇప్పుడు మైండ్ ప్రశాంతంగా వుంది. ఇక నిర్భయంగా ఎగ్జామ్ రాయడానికి వెళతాను'' అంటూ నా పెదాల మీద ముద్దిచ్చింది.

నేనలాగే ఆమెను మళ్లీ కౌగిలిలో బంధిస్తూంటే ''మహానుభావా! ఎగ్జామ్‌కు టైం అవుతోంది. అది రాసి వచ్చాకా మీ దగ్గర శృంగార పాఠాలు మరిన్ని నేర్చుకుంటాను సరేనా?'' అంటూ చిలిపిగా నవ్వి నా నుంచి తప్పించుకెళ్ళింది నా ప్రియ శ్రీమతి.

అన్నట్టు ఇంతకూ నేను నా అర్ధాంగికి తొలిముద్దు ఏ ప్లేస్‌లో పెట్టానో చెప్పనేలేదు కదూ? అమ్మో... ఆశ! నేను చెప్పనంటే చెప్పను. దాన్ని మీ ఊహకే వదిలేస్తున్నాను.

☆

